పేరు మీరే పెట్టండి

అనేక పత్రికలు, నవలలు చదివే మీలోని ఊహాశక్తిని ఉపయోగించండి. ఈ కింది కథ చదివి దానికి ఏ పేరు పెడితే బాగుంటుందో ఊహించి కింది బాక్సులో మీరే రాయండి.

పర్సనల్ సెక్రటరీ పోస్టుకి ఇంటర్వ్యూ జరుగుతోంది.

"మూడు మూడు ఎంత?" అడిగాడు అందుకోసం ప్రత్యేకంగా పిలిపించబడిన సైకాలజిస్ట్ మొదటి అమ్మాయిని.

"ఆరు" అందా అమ్మాయి.

రెండో అమ్మాయిని అడిగాడు. ఆ అమ్మాయి కాసేపు ఆలోచించి "అయితే నొక్కిది లేకుంటే ముప్పైమూడు" అంది.

మూడో అమ్మాయిని అడిగాడు.

"సున్నా" అంది.

ఇంటర్వ్యూ చేసే సైకాలజిస్ట్ అక్కడే కూర్చున్న బాస్‌కి వాళ్ళగురించి వివరించాడు.

"మొదటి అమ్మాయి ఖచ్చితమైన సమాధానమిచ్చింది. రెండో అమ్మాయి మనమేదో లాజిక్ ప్లే చేసామనుకొని రెండు జవాబులు ఇచ్చింది. ఇక మూడో అమ్మాయి తనిష్టం వచ్చినట్లు చెప్పింది. ఆ పోస్ట్‌కి సూట్ అయేది..." అని చెప్పబోతుండగా...

"మూడో అమ్మాయే" కాపీగా అన్నాడు బాస్.

"ఎందుకు?"

"తెల్లగా, బాగా పుష్టిగా, సెక్సీగా, ఆ కళ్ళలో మత్తు ఉంది చూడు. ఆ అమ్మాయినే సెలక్ట్ చెయ్యాలి. నా పర్సనల్ సెక్రటరీ పోస్ట్‌కి బాగా సరిపోయింది" అన్నాడు.

– యం. కె.వి. సీతారామ్
(విశాఖ)

ప్రవంతి నెం: 15లో ఈ పోటీకలో ప్రచురించిన కథకి రచయిత శ్రీ ఎం. అంజిరెడ్డి పెట్టినపేరు: అసలు విషయం

ఈ వారం ఈ శీర్షికలో కథల ఎన్నికల గెస్ట్ ఎడిటర్: శ్రీ కె.కె. మీనన్.

"నేను చదివిన కథల్లో రచయితలకి అనుభవం లేకపోవటంతో కథాప్రక్రియకి దూరంగా రచనలు సాగినట్లు తోచింది. శైలి, బిగి, కథనం ఉన్న 'అనుకోని అతిథి' 'సంగమం' రెండు కథల్ని ఎన్నిక చేశాను. వర్ధమాన రచయితలందరికీ నా శుభాకాంక్షలు."

అంటూ ప్రారంభించిన శ్రీ కె. కె. మీనన్ నూటయాభై కథల్ని ఓ అరడజను నవలల్ని అన్ని పత్రికల్లోనూ రాయటమే కాక–తన వ్యాసాలతో, రేడియో కథలతో అటు పాఠకులకి ఇటు శ్రోతలకి సుపరిచితులు.

"రాసింది కొద్దికాలమైనా నిలవాలనే పేరాశే తనలోని రాయాలనే తపనని మింగేస్తోందని" చెబుతూ "రావిశాస్త్రి శైలితో కాశీపట్నం రామారావుగారిలా కథ రాయాలనే" తన తీరని తీయని కోర్కెను వెలిబుచ్చారు.

అనుకోని అతిథి

సిగరెట్ అయిపోయి వేలు చురుక్కుమనే సరికి, యాష్‌ట్రేలో నొక్కేశాడు సాగర్ దాన్ని. కానీ అంతరంగంలో ఉత్పాతం లేస్తున్న అలోచనల్ని [illegible] అలోచనం తుఫానుకి కారణం. మూడు [illegible] క్రితం విడాకులు తీసుకుంటానని [illegible] తీసుకున్న నిర్ణయం.

వాసంతి పెళ్ళికాకమునుపు రాఘవను ప్రేమించింది. కానీ ఒక దుష్ట క్షణంలో రాఘవ మీద ఒక హత్యకేసు పడింది. ఊరు విడిచి పారిపోయాడు రాఘవ. కొన్నాళ్ళ తర్వాత అసలు హంతకుడు దొరికి రాఘవ నిర్దోషి అని తెలిసినా, రాఘవ జాడ తెలియలేదు. గత్యంతరం లేక సాగర్‌ని పెళ్ళాడవల్సివచ్చింది వాసంతికి. సాగర్‌కి పెళ్ళికముందే చెప్పింది వాసంతి అసఫల ప్రణయం గురించి. అయినా ఆమె అందం, సంస్కారం, ఆమె గతాన్ని కప్పేశాయి.

రాఘవ సాగర్ మిత్రుడిగా మళ్ళీ ప్రవేశించాడు. మొదట్లో చాలా వేదన అనుభవించాల్సి వచ్చింది వాసంతికి. రాఘవను చూస్తూ, అతనితో ఒక అపరిచితురాలిలాగా, స్నేహితుడి భార్య హోదాలో మాట్లాడుతూ, సాగర్‌తో కాపురం చెయ్యటానికి. చివరికి ఒక రోజు సాగర్‌కి చెప్పేసింది రాఘవే తన పాత ప్రేమికుడని. సాగర్ భయపడనూలేదు, బాధపడనూలేదు రాఘవను ఇంటికి రావద్దని అననూలేదు. వాసంతే చివరికి భర్త ప్రవర్తన అర్థంకాక నిలదీస్తే అన్నాడు. "అతను నాకు స్నేహితుడు, నీకూ స్నేహితుడనే అనుకో. అంతకు మించి నువ్వు ఏమీ ఆలోచించకు. నేనూ ఆలోచించను" అని.

కానీ ఆ కథ అక్కడ ఆగలేదు.

"నేను లేడీ! లాయర్ దగ్గరికెడదామా?" వాసంతి పిలుపుకి ఈ లోకంలోకి వచ్చాడు సాగర్. బయల్దేరారు.

లాయర్ తీరికగానే ఉన్నాడు. అతనికి అంతకుముందు రోజే అన్నీ వివరించటం జరిగింది. పిటిషన్ తయారుగా ఉంచాడు. వాసంతి సుందర పేపర్స్ పెడుతూ అన్నాడు "మళ్ళీ ఆలోచించుకో అమ్మా!"

"నో సర్! నా మనసు ఇప్పటికే ఛిద్రమైపోయింది. ఇంక ఈ సమస్య గురించి ఆలోచించలేను. కాపురంలో మొట్టమొదట నిజాయితీ కావల్సి వస్తుంది. వెన్ దట్ లాక్స్...." వాసంతి అంది.

"నాకర్థంకాలేదు" లాయర్ అన్నాడు.

"వైవాహిక ధర్మం ప్రకారం నేను పరపురుషుణ్ణి కన్నెత్తి చూడకూడదు. కానీ రాఘవ మళ్ళీ కనిపించినప్పటినుంచీ నాలోని స్త్రీ అతని వైపు ఆకర్షితురాలవుతోంది. ఆయనకు ఈ విషయం అప్పుడే సూచనప్రాయంగా చెప్పాను. కానీ ఆయన వినలేదు. రాఘవ మా యింటికి రావటం అనే అధ్యాయాన్ని అప్పుడే ముగించి ఉంటే.... పెర్‌హాప్స్ పరిస్థితులు ఇంకోలా ఉండేవేమో కానీ ఇప్పుడు ఒక్క మాటలో